ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.05.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఎగుమతి అవుతున్న ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడానికి మన దేశం ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టి బుద్ధి చెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

2. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ త్రోసిపుచ్చారు.

3. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ( MSME) 2024 జాతీయ అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

4. ములుగు జిల్లాలోని చారిత్రాత్మక రామప్ప ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా తెలంగాణ సంస్కృతి, మహిళా సాధికారత కార్యక్రమాల ను మిస్ వరల్డ్ పోటీదారులు చూసి ముగ్ధులయ్యారు.

**RAJNATH**

గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్తాన్ , పా క్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఎగుమతి అవుతున్న ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడానికి మన దేశం ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టి బుద్ధి చెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు అన్నారు. ఆర్మీ 15 కార్ప్స్ బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో సైనికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ , ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యను అమలు చేస్తున్నప్పుడు భారత సాయుధ దళాలు శౌర్యం , ధైర్యం, జాగురతతో

సేవలందించారని ప్రశంసించారు.

## RAJNATH

పాకిస్తాన్ చేతిలో అణ్వాయుధాల కు ఎటువంటి భద్రత ఉందని రక్షణ మంత్రి ప్రశ్నించారు. పాకిస్తాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ( IAEA) పర్యవేక్షణలోకి తీసుకోవాలని రక్షణ మంత్రి కోరారు.

NSD

**JAISHANKAR PAKISTHAN**

భారత్, పాకిస్తాన్ల మధ్య మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ త్రోసిపుచ్చారు. పాకిస్తాన్ తో లావాదేవీలు ఖచ్చితంగా ద్వైపాక్షికంగానే ఉంటాయని పునరుద్ఘాటించారు. ఈరోజు కొత్త ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమం సందర్భంగా మీడియాతో జయశంకర్ మాట్లాడుతూ.... పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని భారత భూభాగం నుంచి పాకిస్తాన్ వైదొలగడం గురించి మాత్రమే చర్చించాల్సింది ఉందని భారత్ స్పష్టం చే స్తోందని అన్నారు. ఇది చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్న జాతీయ ఏకాభిప్రాయం అని, ఇందులో ఎలాంటి మార్పు లేదని మంత్రి స్పష్టం చెప్పారు. పాకిస్తాన్ తో చర్చలు కేవలం ఉగ్రవాదంపై మాత్రమే జరుగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారని కూడా జై శంకర్ వివరించారు.

**సౌండ్ బైట్ ... జైశంకర్**

భారత్ పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణపై డాక్టర్ ఎస్ జై శంకర్ మాట్లాడుతూ భారత్ కేవలం ఉగ్రవాద స్థావరాలు మాత్రమే లక్ష్యంగా చేసుకుందని , పాకిస్తాన్ సైనిక దళాలు ఇందులో జోక్యం చేసుకోవద్దని భారత్ పాకిస్తాన్ కు సందేశం పంపిందని తెలియజేశారు. అయితే పాకిస్తాన్ ఈ సలహాను పట్టించుకోలేదని జయశంకర్ అన్నారు. మే 10వ తేదీ ఉదయం పాకిస్తాన్ ఘోరంగా దెబ్బ తిన్న అనంతరం కాల్పుల విరమణ ఎవరు కోరుతున్నారో

స్పష్టంగా తెలుస్తోందని అన్నారు.  ఏ దేశానికి ఎంత  నష్టం జరిగిందో ఉపగ్రహ చిత్రాలు  స్పష్టం చేస్తాయని  విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ తెలిపారు.

NSD

**DAVID VANCE SINDOOR**

ప్రముఖ బ్రిటిష్ రాజకీయ వ్యాఖ్యాత రచయిత డేవిడ్ వాన్స్ ఆపరేషన్ సిందూర్ పట్ల గట్టి మద్దతు ప్రకటిం చారు. ఆలస్యంగా ఆరంభించినప్పటికి ఇది అవసరమైన చర్య అని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఒక నిర్వీర్యమైన దేశమని, ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదులను తయారు చేసే అంకుర సంస్థని ఒక వార్తా సంస్థకు ఇ చ్చిన ఇంటర్వ్యూలో ఆయన అ న్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పశ్చిమ దేశాల మీడియా వ్యవహరించిన ఏకపక్ష తీరును ఖండించారు.

**NSD**

## MSME-NATIONAL AWARD

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ( MSME) జాతీయ అవార్డు 2024 కోసం దరఖాస్తులను ఆహ్వాని స్తోంది. ఆసక్తిగల సంస్థలు ఈనెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని MSME ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం 35 జాతీయ అవార్డుల కోసం MSME వ్యవస్థాపకుల పనితీరు, ప్రతిభను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేస్తారు. మహిళా వ్యవస్థాపకులు, SC/ST వ్యవస్థాపకులు, ఈశాన్య ప్రాంతా నికి చెందిన వ్యవస్థాపకుల నేతృత్వంలోని MSMEలకు ప్రత్యేక అవార్డులు అందజేస్తారు. జాతీయ అవార్డు పోర్టల్ , హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు.

NSD

**తిరంగా ర్యాలీ**

ఆపరేషన్ సిందూర్ విజయోత్సవంలో భాగంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణలో చేపట్టిన తిరంగా ర్యాలీ విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొద్ది సేపటి క్రితం హైదరాబాద్ లోని అంబర్ పేట వద్ద మహారాణా ఫంక్షన్ హాల్ నుంచి తిరంగా యాత్రను ఆయన ప్రారంభించారు. ఈనెల 17న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించే తిరంగా ర్యాలీలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాగా తిరంగా యాత్రను బీజేపీ అనుబంధ సంస్థలు , తెలంగాణ సిటిజన్స్ ఫోరం ఫర్ నేషనల్ సెక్యూరిటీ సహకారంతో ఈనెల 18 నుంచి 3 రోజుల పాటు జిల్లా కేంద్రాల్లో, ఆ తర్వాత 3 రోజుల పాటు , మునిసిపాలిటీలు, శాసననసభ నియోజకవర్గాల్లో నిర్వహించనున్నారు.

MSL

**MISS WORLD-TELANGANA**

వరంగల్‌లోని చారిత్రాత్మక రామప్ప ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా తెలంగాణ సంస్కృతి, మహిళా సాధికారత కార్యక్రమాల ను చూసి మిస్ వరల్డ్ పోటీదారులు ముగ్ధులయ్యారు. జానపద నృత్యాలు, సంగీతంతో కూడిన సాంప్రదాయ బతుకమ్మ పండుగతో 50 మంది పోటీదారులకు స్వాగతం పలికారు. ములుగు జిల్లాలో ఉన్న యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప ఆలయం క్లిష్టమైన శిల్పాలు , ఆధ్యాత్మిక వాతావరణం సందర్శకులను బాగా ఆకట్టుకున్నాయి. చాలామంది ఆలయ ఆచారాలలో పాల్గొన్నారు , శివుడికి అభిషేకం చేశారు. ఆలయ పూజారుల నుండి ఆశీర్వాదాలు పొందారు. USA, కెనడా, పనామా, అర్జెంటీనా వంటి దేశాల నుండి పోటీదారులు తెలంగాణ సాంస్కృతిక లోతు , హృదయపూర్వక ఆతిథ్యాన్ని ప్రశంసిస్తూ ఆకాశవాణి ప్రతినిధితో తమ అనుభవాలను పంచుకున్నారు.

(SOUNDBYTES-MISS USA, MISS CANADA, MISS PANAMA - MISS ARGENTINA)

NSD

**RUSSIA-UKRAINE TALKS**

రష్యా, ఉక్రెయిన్ మధ్య వివాదాన్ని సైనికపరంగా పరిష్కరించలేమని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. నాటో విదేశాంగ మంత్రుల అనధికారిక సమావేశం కోసం తుర్కియేలోని అంటాల్యాకు చేరుకున్న తర్వాత అమెరికా అగ్ర దౌత్యవేత్త ఈరోజు మీడియాతో మాట్లాడుతూ. .. రష్యా , ఉక్రెయిన్ మధ్య యుద్ధం సైనిక పరిష్కారం ద్వారా కాకుండా, దౌత్యపరమైన చర్చల ద్వారా ముగియబోతోందని అన్నారు. ఉక్రెయిన్ వివాద పరిష్కారం చుట్టూ ఉన్న పరిస్థితి సంక్లిష్టంగానే ఉందని అంటూ... చర్చల ప్రక్రియలో త్వరలో పురోగతి సాధిస్తామని ఆశిస్తున్నట్లు రూబియో తెలిపారు.

NSD

**ADD EVE KHELO INDIA BIHAR**

ఖేలో ఇండియా యువజన క్రీడల్లో మహారాష్ట్ర అత్యధికంగా 158 పతకాలు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మహారాష్ట్ర క్రీడల మిషన్ అధిపతి మహాదేవ్ కష్టావడే, మాట్లాడుతూ... ఆతిథ్య రాష్ట్రం బీహార్ కూడా గట్టి పోటీనిచ్చి అత్యధిక పతకాలను సాధించింది. గతంలో సింగిల్ డిజిట్ నుండి ఈ సంవత్సరం 36 పతకాలు సాధించే స్థాయి కి ఎదిగింది. ముఖ్యంగా అథ్లెటిక్స్ లో రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని బీహార్ రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ డైరెక్టర్ జనరల్ రవీంద్రన్ శంకరన్ అన్నారు.

**NSD**

**<><><>**

Defence Minister Rajnath Singh today said that Operation Sindoor is India's impregnable and strong response to terror being exported from Pakistan and Pakistan Occupied Jammu & Kashmir, for the last several decades now.

Addressing the troops at Army's 15 Corps Badami Bagh Cantonment, he commended Indian the armed forces for their valour, bravery and meticulous work while executing Operation Sindoor.

**[(null) - 1400- RAJNATH--OP SINDOOR/ AS CITIZEN - ]**

The Defence Minister questioned the safety of nuclear weapons in

the hands of Pakistan. He said Pakistan's nuclear weapons should be taken under the supervision of International Atomic Energy Agency (IAEA).

**GAURAV EP-I 15.5.25**

**JAISHANKAR-PAKISTAN**

External Affairs Minister Dr. S. Jaishankar today ruled out any third party mediation between India and Pakistan, reiterating that dealings with Islamabad will be strictly bilateral. Talking to media on the sidelines of an event in New Delhi, Dr Jaishankar said, India has made it clear that the only thing which remains to be discussed with Pakistan is the vacating of illegally occupied Indian territory in Pakistan-occupied Kashmir.

The External Affairs Minister stressed that this is a national consensus for years, and there is absolutely no change in India's position. He highlighted that Prime Minister Narendra Modi made it very clear that talks with Pakistan will be only on terror. He added that Pakistan has a list of terrorists that needs to be handed over, and they have to dismantle the terrorist infrastructure.

**(S/B JAISHANKAR)**

On cessation of firing and military action between India and Pakistan, Dr Jaishankar elaborated that New Delhi had sent a message to Islamabad that only terrorist infrastructure is being taregted and asked the Pak military not to interfere. However, he said, Pakistan chose to ignore the advice. He added that it is clear who wanted cessation of firing after Pakistan got badly hit on the morning of 10th May. The External Affairs Minister pointed out that the satellite pictures show how much damage India did and what little damage Pakistan did.

**(S/B JAISHANKAR)**

The External Affairs Minister stressed that the Indus Waters Treaty will continue to be held in abeyance until cross-border terrorism by Pakistan is credibly and irrevocably stopped.

**(S/B JAISHANKAR)**

On India-US Trade, Dr Jaishankar said negotiations have been going on and any trade deal has to be mutually beneficial and work for both the countries. He added that this is India's expectation from the trade deal and until that is done, any judgment on it would be premature.

**(S/B JAISHANKAR)**

<><><>SUPARNA/1648 HRS

**GAURAV DP-I 15.05.2025**

**DAVID VANCE-SINDOOR**

British political commentator and writer David Vance extended strong support to Operation Sindoor, calling it long overdue and a necessary move. In an interview with a news agency, He said that he considers Pakistan of being a failed state, a terrorist state and a terrorist incubator. Mr Vance also condemned the Western media for its biased coverage of the Pahalgam terror attack. He further criticized media outlets for referring to terrorists as gunmen and accused them of favouring Pakistan.

**<><>AMAN/1643**

**SWATI EP-I 15-05-2025**

**MSME-NATIONAL AWARD**

The Ministry of Micro, Small and Medium Enterprises (MSME) has invited applications from MSMEs for the National Award 2024. In a statement, The MSME said that Interested enterprises can apply in different categories for the awards till 20th of this month. At present there is a provision of 35 Nos. of National Awards to MSMEs. It said that the government recognizes the contributions of MSME entrepreneurs for their outstanding performance and encourages them by conferring awards at the National Level. The statement further added that there is special provision of Awards to MSMEs led by Women Entrepreneurs, SC/ST Entrepreneurs and Entrepreneurs from the North Eastern Region.

The Applications are invited through National Award portal and Rashtriya Puraskar Portal of Ministry of Home Affairs.

**<><>AMAN/1752**

**GAURAV::ABHISHEK EP-I 15.05.2025**

**MISS WORLD-TELANGANA**

Miss World contestants were left mesmerized by the vibrant culture and women empowerment initiatives in Telangana during their visit to the historic Ramappa Temple in Warangal.

The 50 contestants were welcomed with the traditional Bathukamma festival, accompanied by folk dances and music. The intricate carvings and spiritual atmosphere of the Ramappa Temple, a UNESCO World Heritage Site which is located in Mulugu district, deeply impressed the visitors. Many participated in temple rituals, performed Abhishekam to Lord Shiva, and received blessings from the temple priests. Contestants from countries including the USA, Canada, Panama, and Argentina shared their moving experiences with Akashvani News, praising Telangana's cultural depth and warm hospitality.

**(SOUNDBYTES-MISS USA, MISS CANADA, MISS PANAMA AND MISS ARGENTINA)**

**M S LAKSHMI/HYDERABAD/MAIL/1744 HRS**

**GAURAV::ABHISHEK EP-II 15.05.2025**

**ADD EVE KHELO INDIA BIHAR**

At the Khelo India Youth Games, Maharashtra has once again secured the top position, finishing with an impressive haul of 158 medals.

Talking to Akashvani News, Maharashtra's Chef de Mission for the games, Mahadev Kashgavade, attributed the state's continued success to strong government support and a proactive approach to promoting sports.

**(BYTE: MAHADEV KASHGAVADE)**

Meanwhile, host state Bihar emerged as one of the biggest gainers, significantly improving its performance by increasing its medal tally from single digits in previous editions to 36 this year. Director General of Bihar State Sports Authority Ravindran Shankaran said the state has made notable progress, particularly in athletics.

**(BYTE: RAVINDRAN SHANKARAN)**

**DHARMENDRA/ PATNA/MAIL/1758 HRS**

**RUSSIA-UKRAINE TALKS**

US Secretary of State Marco Rubio today said that the conflict between Russia and Ukraine cannot be solved militarily. The top US diplomat was talking to media after arriving at Antalya in Türkiye for an informal meeting of NATO foreign ministers. He said, the war between Russia and Ukraine is going to end not through a military solution, but through a diplomatic one. Mr Rubio further stated that the US hopes that progress will soon be made in the negotiation process, noting the situation around the settlement of the Ukrainian conflict remains complicated. The statement comes as Delegations from Russia and Ukraine are set hold direct peace talks in Türkiye's city Istanbul later in the day.

Ukraine President Volodymyr Zelensky has reached Türkiye for potential negotiations with Russia. Speaking to journalists at the Ankara airport upon arrival, President Zelensky said that the Ukrainian delegation is of the highest level, including Foreign Minister Andrii Sybiha, representatives of the military and the Presidential Office, and heads of all intelligence agencies.

Meanwhile, Russian Foreign Ministry Spokesperson Maria Zakharova said that the Russian delegation has reached Istanbul for talks with Ukraine and is ready for serious work. She added the Russian President proposed restarting those direct talks without delay or any preliminary conditions.

<><><>**NARGIS/IANS/1701**